# ప్రత్యుత్తరం

సువర్ణ



ప్రియమైన నీ(మీ)కు,

ఎలా వున్నావు అని అడగను. ఎందుకంటే నీవులేని నేను ఎలా సంపూర్ణత్వం పోగొట్టుకున్నానో నేను లేని నువ్వుకూడా అలాగే వుంటావనీ (ఉండాలనీ) అనుకుంటున్నాను. పొద్దున్నే కిటికీలోనుంచి నా ముఖంమీద పడాలని విశ్వప్రయత్నం చేస్తున్న సూర్యకిరణాలని గుబురుగా పెరిగిన చెట్లు ఆపేస్తున్నాయి. ఈ ప్రయత్నంలో అవి చేస్తున్న చిన్న శబ్దాలకి మెలకువ వచ్చింది.

ఏయ్! నీకు వినిపిస్తున్నాయా ఈ పక్షుల కువకువలు? ఈ శబ్దాల మధ్య మేలుకొని కిటికీ దగ్గరకు వెళ్ళి ఆ పక్షిని చూసేలోపే నువ్వులేవని నా తలపులోని నిరాసక్తత నన్ను ఆవరిస్తోంది. చాలా సార్లు నువ్వులేవన్న నిజం చుట్టూ చూసుకుంటేగానీ నాకు గుర్తుకురావటంలేదు. నిన్న ఏమయ్యిందో తెలుసా? నీకు లెటర్ పోస్టు చేద్దామని బయటకు వచ్చాను.

నువ్వెప్పుడూ నాతోనే వుంటావుగా! నీతో మాట్లాడుకుంటూ రోడ్డుమీద నడుస్తున్నాను. చాలా లావుగా వున్న ఒకతను స్కూటర్ మీద వెళ్తున్నాడు. అలాంటి అతన్ని ఇంతకుముందు నువ్వు నాకోసారి చూపించి, "వినాయకుడి కింద ఎలుక పరిగెడుతోంది చూడరా" అనిఅనటం గుర్తొచ్చి నవ్వుకున్నాను. తనని చూసి నవ్వాననుకొని అతను స్కూటర్ ఒక పక్కగా ఆపి నా కోసం చూస్తూ హారన్ వేశాడు. తలెత్తి చూసిన నాకు భయంవేసింది. వెంటనే రోడ్డు అవతలి వైపుకు వెళ్ళాను. తలవంచగానే మళ్ళీ నువ్వు వచ్చేశావు. నీకు ఇది చెప్తే కోపం వస్తుందని తెలుసు. "ఎవరికో భయపడటం ఏంటిరా పిచ్చితల్లీ! ధైర్యంగా సమాధానం చెప్పాలికానీ" అంటావు. కానీ అతనికి సమాధానం ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అని నేను ఆలోచిస్తూ వుంటే మరి అంతసేపూ నువ్వు నాకు దూరమైపోతావుగా!

అందుకే అతన్ని తప్పించుకున్నాను. మళ్ళీ కోపం వచ్చింది కదూ! "అంత పిచ్చి పనికిరాదు" అంటావు. ఏంచెయ్యనూ? నువ్వులేక నీ ఆలోచనలూ లేకపోతే నాకు పిచ్చెక్కిపోదూ! నన్నర్థం చేసుకుంటావుకదూ! నిన్న చదువుతూ చదువుతూ తలపైకెత్తి ఎటో చూస్తోంటే చుట్టూవాళ్ళు "ఈవేళలో నీవు ఏం చేస్తూవుంటావో అని అక్కడికి వెళ్ళిపోయాయా ఆలోచనలూ?" అని అడిగారు. వాళ్ళకేం తెలుసు నువ్వేం చేస్తున్నావో అని నేను ప్రత్యేకంగా ఆలోచించనక్కర్లేదనీ, నువ్వెప్పుడూ ఏం చేస్తున్నావో నాకు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందనీ? అన్నట్టు, చెప్పటం మర్చిపోయాను. నన్ను బలవంతాన వీళ్ళందరూ సినిమాకి తీసుకువెళ్ళారు. సినిమా చూస్తున్నంత సేపూ మనిద్దరం కలిసి విశ్వప్రయత్నం చేసి ఒక సినిమాకి వెళ్ళటం గుర్తొచ్చింది. అందరూ ఖాళీ దొరికితే సినిమాలకి ఎందుకు వెళ్తారో నాకు అర్థం అయ్యేదికాదు. అందరూ చెప్పగా చెప్పగా చివరికి మనకు కూడా వెళ్ళాలనిపించి అప్పటికి వందరోజులు పూర్తిచేసుకున్న ఒక హిట్ పిక్చర్‌కి వెళ్ళాము. మనం మాట్లాడుకుంటుంటే వెనుకనుంచీ తట్టి సైలెన్సు ఫోజు పెట్టిన బట్టతలాయన నీకు గుర్తున్నాడా? అందరికీ ఇబ్బంది కలిగించటం ఎందుకులే అని మాట్లాడకుండా నీ భుజంమీద నేను తలపెట్టి పడుకుంటే, నా తలమీద నువ్వు బుగ్గపెట్టి నిద్రపోవటానికి ప్రయత్నించావు. మనముందు ఒక తెర వుందనీ, దానిమీద ఏదో జరుగుతోందనీ మనం ఎప్పుడో మర్చిపోయాం. ఇంతలో మనిద్దరి సీట్ల మధ్య నుంచి సినిమా చూస్తున్న ఆ బట్టతల అంకుల్ కొడుకు నాకు కనిపించటంలేదంటూ ఏడుపు లంకించుకున్నాడు. ఈ గొడవంతా ఎందుకులే అని ఇద్దరం బయటకు వచ్చి ఆ వాచ్‌మాన్‌ని గేటు తియ్యమంటే పిచ్చిచూపులు చూసిన అతనిని చూసి బహుశా ఇలా బయటకు వచ్చిన మొదటి జంట మనవే అయ్యుండొచ్చు అని ఎలా నవ్వుకున్నామూ? పార్కులో కూర్చుని నువ్వు పాడుతోంటే నీ వడిలో తలపెట్టి వింటున్నప్పుడు కలిగిన ఆనందానుభూతి ఈ సినిమాలు చూసేవాళ్ళకు చెప్తే ఏమర్థమవుతుంది?




అప్పుడప్పుడూ నీ జ్ఞాపకాల నుండి బయటపడే ప్రయత్నం చేస్తాను. మరి నేనూ పని చేసుకోవాలిగా? అప్పుడు నన్ను నేను వేసుకునే మొదటి ప్రశ్న ఏమిటో తెలుసా? నువ్వు నాకేమౌతావు? ఒక స్నేహితుడిలా నా దుఃఖాన్ని సంతోషాన్ని పంచుకుంటావు. ఒక తండ్రిలా నా ఆలనా పాలనా చూస్తావు. అలసిపోయానురా అంటూ నా ఒడిలో పసిపిల్లాడిలా తలపెట్టి నిద్రపోతావు. ఒక అన్నలా ఎవడురా నీవైపు చూసిందీ? వాడి కళ్ళు పొడిచేస్తాను అంటూ ఆవేశపడతావు. ఒక మామూలు భర్తలా సారీ అమ్మా భోజనానికి రావటానికి వీలవ్వదు, నువ్వు తినేసెయ్యి" అంటావు! నీకోసం చూసిచూసి అలసిపోయి నిద్రలో వున్న నన్నులేపి అమ్మలా ముద్దలు కలిపి తినిపిస్తావు. ఒక ప్రేమికుడిలా నన్ను చూస్తూ గంటలుగంటలు గడిపేస్తావు. ఒక ఆరాధకుడిలా నా మీద కవితలు రాసి వినిపిస్తావు. ఇంతమందిని నింపుకున్న నీలోని ఏ మనిషిని నేను ప్రేమించానో అర్థం కావటం లేదు. కానీ వీళ్ళలో ఏ ఒక్కరు నీలో లేకపోయినా ఇంతగా ప్రేమించేదాన్ని కాదేమో! నీకో రహస్యం చెప్పనా? ఇంత ప్రేమనా, లాలిత్యాన్నీ, అనురాగాన్నీ కోల్పోతానేమో అని భయమేసేది. నాలోని ప్రతి అణువూ నీ సాన్నిధ్యాన్ని కోరుకుంటుంది. ఈ కోరికని గట్టిగా అదిమిపెట్టాలని ప్రయత్నిస్తే నాలోని వ్యక్తి నాకే ఎదురు తిరుగుతుందని నాకు నేనే భయపడేదాన్ని. అవునూ! ఇది నీకు రహస్యమేమిటీ? అన్నీ అర్థం చేసుకోగలిగావు కాబట్టే ఈ బంధం కలకాలం నిలవాలనే ఆలోచన నీకు కలిగిందికదూ! చిత్రంగా ఆడవాళ్ళలో కనిపించే పెళ్ళితొందర నీలో కనిపించింది నాకు. ఇదేంటీ నా బదులు

కూడా తనే ఆలోచించేస్తున్నాడూ అనుకునేదాన్ని. నాతో మాట మాత్రమైనా చెప్పకుండా మా ఇంటికి వెళ్ళి అమ్మనీ, ముఖ్యంగా నాన్ననీ ఒప్పించి పెళ్ళికి ఏర్పాటులన్నీ చేసేశాక అదొక సాధారణ విషయంలా నాతో చెప్పావు.

ఇక్కడి వరకూ రాసిన లలితకి మళ్ళీ రొటీన్ కథల లోకి వెళ్ళిపోతున్నానేమో అనిపించింది. తన ఊహా లోకాన్నంతా ఇంకా చాలా రాయాలనుకుంది కానీ ఇదేంటీ ఈ అమ్మాయి (తన ప్రమేయం లేకుండానే) పెళ్ళి చేసేసుకుందీ అని విస్తుపోతూ తను రాసినదంతా మళ్ళీ చదువుకుంది. లేదులేదు! ఇలాకాదు! ఇంకోలా రాయాలి, అని ఆలోచిస్తూ కూర్చుంది.

ఆమె రాసినవి చదివి వసంత్ చాలా ఆనందిస్తాడు. తనూ లలితను ప్రేమిస్తాడు. కానీ తను రాసిన కథలలోని పాత్రలాగా వుండలేడు. తన దృష్టిలో, పనీ పాటా, భవిష్యత్తు లేనివాళ్ళు చేసే పనులు అవి. చదవటానికీ ఊహించుకోవటానికీ మాత్రమే బావుంటాయి. జీవించటానికి పని చెయ్యవు

రెండురోజుల తరువాత లలిత మళ్ళీ రాయటం మొదలుపెట్టింది.

"నేను ఈ గదిలో వున్నంతసేపూ నువ్వు నన్ను చుట్టేసినట్టు నీ ఆలోచనలు వెచ్చగా నన్ను చుట్టేసి వాటిలో నన్ను దాచేసుకుంటాయి. ఆ వెచ్చదనం నాకెంత ధైర్యాన్ని ఇస్తుందో తెలుసా? మనిద్దరం కలిసి గడిపిన ప్రతి నిముషం మంచుబిందువులా కరిగి జారిపోతుంది కానీ ఆ నిముషం తాలూకు జ్ఞాపకం మాత్రం ఎన్నిరోజుల తరువాత తరచి చూసినా నేనిక్కడే వున్నానంటూ స్వచ్ఛంగా నవ్వుతూ దర్శనమిస్తుంది. నీ సమక్షం నాకెంత ప్రశాంతతనీ ధైర్యాన్నీ ఇస్తుందో తెలుసా? అందరూ రెండు రోజుల్లో చేసే పనిని నేను ఒక్కరోజులో చేసేస్తాను. మరి నువ్వు లేకపోతే చూడు ఆరురోజులైనా నాపని ఒక్క అంగుళం కూడా ముందుకు కదలటంలేదు. మళ్ళీ కోపం వచ్చిందికదూ? "అదికాదురా, నాకర్థం కావటంలేదు. మన ప్రేమ మన జీవనానికీ ఎదుగుదలకీ ఆటంకం కాకూడదు. ఆ ఉధృతం తగ్గేందుకు భగవంతుడు చూపినదారి పెళ్ళి. అందుకే నేను పెళ్ళికి అంత తొందరపెట్టింది" అంటావు. నిజమే! నువ్వు ఏది చెప్పినా నేను వింటాను. ఈ ఒక్క విషయంలో ఎందుకో నిన్నూ, నీ ఆలోచనలనీ ఆపలేకపోతున్నాను. అదుపు చేయలేకపోతున్నాను. నీ ఆలోచనల నుండి బయటపడి నేను నేనుగా వుండలేకపోతున్నాను. నా చూపులోనూ, శ్వాసలోనూ, ప్రతి కదలికలోనూ నువ్వు వున్నావు. నా ప్రతి అణువులోనూ వున్న నిన్ను ప్రక్కకు పెట్టటం సాధ్యమా?"

లలితకు ఈసారి చిరాకేసింది. ఏమిటీ అమ్మాయి తన ప్రమేయం లేకుండా వాడిని ఊ... తెగ ప్రేమించేసి తను మలచాలి అని అనుకున్న పాత్రకి ఇంత విరుద్ధంగా తయారయ్యిందీ? తను ఏమనుకుంది? ఒక అందమైన అమ్మాయి ప్రేమ వలలో పడి చిక్కుకుపోయి మోసపోయి తరువాత నిజం గ్రహించి ధైర్యంగా... ఒక కొత్త పంథాలో తన కథానాయికకు సుఖాంతమైన జీవితాన్ని ఇచ్చి ఆదర్శప్రాయంగా మలచాలనుకుంది. అయితే ఈ అమ్మాయి ఒక అబలలా, బేలగా నువ్వేనా సర్వస్వం అంటుంటే విలన్ లాగా మోసగించాల్సినవాడు, "వద్దురా, పెళ్ళి చేసుకొని ప్రాక్టికల్‌గా బతుకుదాం అని మంచి హీరో అయిపోతున్నాడు. ఏంచెయ్యాలో తోచక ఆ కథవైపు అయోమయంగా చూస్తూ కూర్చుంది. అంతలో కాలింగ్‌బెల్ మోగింది. వేళకాని వేళలో ఎవరబ్బా అనుకుంటూ వెళ్ళి తలుపుతీసింది.

లలిత మధూహ అనే కలం పేరుతో అప్పుడప్పుడూ కథలూ కవితలూ రాస్తూ వుంటుంది. సాహిత్యం అంటే ఆసక్తి, మంచి అభిరుచీ వున్న వ్యక్తి. ఉద్యోగం చేయటం ఇష్టం లేకపోవటంతో చదువు తరువాత పెళ్ళైన దగ్గరినుంచీ ఇంట్లోనే వుంటోంది. అయితే క్షణం తీరిగ్గా కూర్చోవటం తనకి ఇష్టం వుండదు. ఇంటీరియర్ డెకొరేషన్ అనీ, మొక్కలు పెంచటం అనీ, పుస్తకాలు చదవటం అనీ, కథలు రాయటం అనీ, ఏదో ఒకటి చేస్తూనే వుంటుంది. వసంత్ కూడా ఆమెని ప్రోత్సహిస్తూ వుంటాడు. ఒకరోజు,

"వసంత్ మనమెలా గడపాలని వుందో తెలుసా?" అంటూ మొదలుపెట్టి తన స్వప్నాలన్నీ వివరించింది. అంతా ఓపిగ్గా విన్న తరువాత, "భూమ్మీదుండగా తీరే కలలు కాదు" అనుకొని, "అవును చిన్నూ, చక్కగా ఇవన్నీ కథలాగారాయరాదురా?" అన్నాడు. ఆమె నిజంగా కథ మొదలుపెట్టే వరకు వదిలి పెట్టలేదు. అలా మొదలైన కథలు రాయటం ఆమెకు హాబీగా మారి ఎంతో తృప్తినివ్వసాగింది. అయితే భర్త ఎందుకు ప్రోత్సహిస్తున్నాడో ఆమె గ్రహించలేకపోలేదు.

ఇక్కడ వసంత్ గురించి కూడా కొంచెం చెప్పాలి. వసంత్ దృష్టిలో తమది ప్రేమ వివాహం. ఆమెను ఒక పెళ్ళిలో చూసి ఆమె అందాన్నీ అణకువనీ ఇష్టపడి పెద్దవాళ్ళతో చెప్పి వివాహం కుదుర్చుకున్నాడు. అయితే పెద్దవాళ్ళు అభ్యంతరం చెప్పాల్సిన అవసరంరాదు అని నిర్ధారించుకున్నాకే వాళ్ళకి చెప్పాడు. పెళ్ళయిన తర్వాత వసంత్‌కి లలిత చాలా ఇమోషనల్ అనీ, చాలా సున్నితమైన మనసు అనీ అర్థమయ్యింది. ఇది తనకి చాలా ఇబ్బంది కలిగించింది. అందుకే లలితకు కథలు రాయమని సలహా ఇచ్చి ప్రోత్సహించాడు. లలితను బాధపెట్టడం అతనికి ఇష్టంలేదు. పొద్దున్నే పువ్వురాలి కిందపడటం చూసి కొంచెం విచారించి, ఆ పువ్వు ఎవరి కాలికిందైనా పడినలిగిపోతే తెగ బాధపడిపోతుంది. ఇవన్నీ వసంత్‌కి చాలా చిన్న విషయాల్లాగా కనిపిస్తాయి. ఇంత చిన్నవాటికి కదిలిపోతే మరి జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లు ఎలా తట్టుకుంటాం అనుకుంటాడతను. కానీ పైకి అంటే తను బాధపడుతుందని తనతోపాటు చూస్తూ, తను చెప్పినవి వింటూ వుంటాడు. లలిత రాయటం మొదలుపెట్టిన తరువాత తననుంచి అదేరకమైన స్పందన రావాలని కోరుకోవటం చాలావరకూ తగ్గించేసింది. అంటే అతనికి బలవంతాన చూడవలసినవీ వినవలసినవీ తప్పాయి. బాధ కలిగినా ఆనందం కలిగినా వెంటనే అది ఆమె రాతలో ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు వసంత్ బాధ్యతల్లా ఆమె రాసినవి చదివి ఎక్కడైనా చిన్నచిన్న మార్పులకు సలహాలివ్వటం. ఏ మాటకామాటే చెప్పుకోవాలి. ఆమె రాసినవి చదివి వసంత్ చాలా ఆనందిస్తాడు. తనూ లలితను ప్రేమిస్తాడు. కానీ తను రాసిన కథలలోని పాత్రలాగా వుండలేడు. తన దృష్టిలో, పనీపాటా, భవిష్యత్తు లేనివాళ్ళు చేసే పనులు అవి. చదవటానికీ ఊహించుకోవటానికీ మాత్రమే బావుంటాయి. జీవించటానికి పని చెయ్యవు. ఒక పెద్ద కాంట్రాక్టు చేతికి వస్తేనో, మార్కెట్‌లోకి వచ్చిన కొత్తకారు కొనగలిగితేనో సంతోషించాల్సిన విషయంకానీ, పువ్వు పూసిందనీ పిట్టకూసిందనీ సంబరపడటం తనవల్లకాదు.



లలితకు ఇప్పుడిప్పుడే భర్త ధోరణి అర్థమవుతోంది. తనకి పూర్తిగా వ్యతిరేక స్వభావం అతనిది. కాకపోతే తనను చిన్నబుచ్చుకుండా విని ఒక నవ్వు నవ్వి ఊరుకుంటాడు. ఆ నవ్వులోని వ్యంగ్యం, "పిచ్చి మొహమా!" అనే ఆ చూపు తను చాలాకాలం వరకూ గ్రహించలేదు. తెలుసుకొని మాత్రం ఏం చెయ్యగలుగుతోంది? తెలవనప్పుడే నయం. చక్కగా ఏది అనిపిస్తే అదిచెప్పేది. ఇప్పుడు ఇది చెప్తే నచ్చదేమో. ఆ నవ్వు నవ్వుతాడేమో అని భయం. మిగిలిన విషయాల్లో చాలా ప్రేమగా వుంటాడు వసంత్. తనని చిన్నూ అని ముద్దుగా పిలుస్తాడు. ఇంటి పనిలో తన దగ్గరేవుండి, అవసరమనిపిస్తే సాయం చేస్తూ వుంటాడు. ఒక్కోసారి తనే మరీ చిన్నచిన్న వాటికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తుందేమో అనిపిస్తుంది. మళ్ళీ తనకే మనిషికి కళ్ళుండీ, మనసుండీ, భాష వుండీ ఏంలాభం? మిగిలిన జీవులలా స్పందించలేకపోతే అనిపిస్తుంది. ఈ విషయం వసంత్‌కి ఎప్పటికి అర్థం అవుతుందో అనుకుంటూ వుంటుంది.

కథ గురించి ఆలోచిస్తూ వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా వసంత్‌ని చూసి, ఇంత త్వరగా వచ్చారేమిటి అనికూడా అడక్కుండా తన ఆలోచనల్లో తనుండిపోయింది. "ఏంటి చిన్నూ అంత దీర్ఘాలోచన? నన్నుకొంచెం పట్టించుకోరా!" అన్నాడు వసంత్.

"అదికాదండీ, ఒక కథ రాస్తున్నానని చెప్పానుగా! నేను రాయాలి అని అనుకున్న విధంగా రావటంలేదు. ఏదో రాస్తున్నాను. తరువాతేమో నచ్చటంలేదు. ఇదిగో చూడండి" అంటూ కాగితాలు అతని చేతిలో పెట్టి కాఫీ కలిపి తేవటానికి వంటింట్లోకి నడిచింది.

ఐదు నిముషాల తరువాత కాఫీ తేబోతున్న లలితకు ఎదురెళ్ళి "బాగానేరాశావు కదోయ్! ఎందుకు ఆగిపోయావు? ఇందులో అంతగా ఆలోచించాల్సిన అవసరం నాకేం కనిపించటంలేదే?" అన్నాడు.

కాఫీ కప్పందుకుంటూ "అదికాదూ! ఆ అమ్మాయి మళ్ళీ ఒక మామూలు స్త్రీలాగా అయిపోవటం నాకిష్టంలేదు. ముఖ్యంగా ఆమె ప్రేమించిన వాడు హీరోగా అయిపోవటం అస్సలు నచ్చటంలేదు" అంది. "అంతేగా! ఎలాగూ ప్రస్తుతం వాళ్ళు దూరంగానే వున్నారుకదా! వాడిని తిరిగి ఈ పిల్ల దగ్గరకురానివ్వకు. మెల్లగా తన ఊహాలోకం నుంచి బయటపడి తను బతకటం నేర్చుకొని నలుగురినీ బతికించే మార్గంకోసం చూస్తుంది" అన్నాడు.

"పెళ్ళి చేసుకొని దగ్గరగా వుండి కూడా ఆమెని బాధపెట్టవచ్చుగా" అంది. ఈసారి వసంత్ కొంచెం

పోయాను. అన్న భావంతో చూస్తున్న వసంత్‌ని ఒడిలోకి తీసుకొని తల నిమురుతూ కూర్చుంది. నిద్రలోకి జారిపోబోతున్న వసంత్‌కి అన్నం కలిపి తినిపించింది. చాలారోజుల తరువాత వసంత్ ఆరోజు ప్రశాంతంగా నిద్రపోయాడు.


మరుసటిరోజు పొద్దున్నే వసంత్‌కి పేపరు బదులు రెండురోజుల క్రితం వచ్చిన వీక్లీ ఇచ్చింది. అందులో లలిత ఎప్పుడో మొదలుపెట్టి సగంలో ఆపేసిన కథ వచ్చింది. కూర్చుని చదవసాగాడు వసంత్. ఒక కథలా లేదు. అన్నీ ఉత్తరాలే. అవే కథను నడిపించాయి. మొదటి ఉత్తరం రెండు పేజీలు ఉంటే, చివరిది రెండు లైన్లే వుంది. అయితే దాని తరువాత మొదటిసారిగా ఆ అబ్బాయిరాసిన ఉత్తరం వుంది. మొదట్లో ప్రతిరోజూ ఉత్తరం రాసిన అమ్మాయి క్రమంగా నెలకి ఒకటి రాసింది. కారణం అతని నుంచి సరైన ఉత్తరాలు రాకపోవటం అని తెలుస్తోంది. వాళ్ళిద్దరికీ పెళ్ళైపోయింది. అతను ఏదో ట్రెనింగ్ మీద ఆరునెలలు వేరేచోటకి వెళ్ళాల్సి వచ్చింది. ఒక ఉత్తరంలో "నువ్వు, అజిత్ (మీ ఆఫీసర్) భార్య గురించి రాశావు. ఆమె ఏవిధంగా టైం వృధా చెయ్యదనీ, ఎప్పుడూ ఆఫీసూ, ఫైల్సు, డిస్కషన్స్‌లో మునిగి వుంటుందనీ, ఆమె నీకు చాలా నచ్చిందనీ ఆమెలా నేనూ వుంటే బావుంటుందనీ రాశావు. నేను కూడా అలాగే వుండడానికి ప్రయత్నిస్తాను. నీ సంతోషమే నా సంతోషం" అని ఆమె రాసింది. వసంత్ వెంటనే తను తన ఆఫీస్‌లో ఆఫీసర్ లెవల్‌లోవున్న ఒక ఆమె గురించి చెప్పటం గుర్తొచ్చింది. మంచుపొగలు వీడినట్లు అతని సందేహాలన్నీ వీడిపోయి చివరిగా అతని ఉత్తరం చదవసాగాడు.



కవిత

# నిర్వేదనం

గమనాగమనాలను
తన గమనంలోకి మార్చుకుని
వ్యక్తావ్యక్త చేతనలో
లయిస్తోంది కాలభ్రాంతి.
ఉనికే లేని ఊహాభ్రమణానికి
ఉదయాస్తమయాలే కొలమానంగా
నడకే రాని అనాది చేతనకు
ఆది మధ్యాంతాలే ప్రమాణంగా
అనంతమైన శూన్య వారాశిలో
గ్రహాల గుహల వాకిట్లో
తిరిగే ఆత్మల
సంచారం
మరో జన్మకై పడే ఆరాటం
ఘోషలన్ని నాదబ్రహ్మాన లీనమై
ఏక వాదన వేదమే ఓంకార గానమై
శ్రుతిస్తూ గతిస్తున్న జీవజాలం
అందుకునే
అనంతకాంతి
సంవీక్షణం
నిర్వేదనా
నిర్మమల నిశ్వసనమే
మోక్షం



\- నందమూరి లక్ష్మీపార్వతి

ప్రియమైన చెలికి,

నేను నా పరిపూర్ణత్వాన్ని పోగొట్టుకొని ఆరునెలలు అయ్యింది. కానీ అది గ్రహించింది మాత్రం నిన్నటి రెండు లైన్ల ఉత్తరం చూశాకే. (How are you? I am fine here. Where are you coming?) నీ ఊహా ప్రపంచంలేని నిన్ను ఊహించుకోలేకపోతున్నానురా! నీ మేధస్సుకి అది అడ్డుపడుతున్న ముల్లు అనుకున్నాను కానీ పొద్దున్నే పూచిన పువ్వుకి వన్నెతెచ్చే మంచు బిందువులు అనుకోలేదు. ఎంత బాధేసిందో? నిన్నెంత బాధపెట్టానో నా ఉత్తరాలతో, మాటలతో, ఆ ఉత్తరాలే, మాటలే నీ నుంచీ నేను ఎదుర్కొనేటప్పటికి ఎంత తల్లడిల్లిపోయానో తెలుసా? నేనే ఊపిరిగా ప్రాణంగా సర్వస్వంగా భావించే నీకు ప్రపంచం తెలీకపోతే ఎలా అని తెలియచెప్పాలి అనుకున్నాను కానీ నాకు నువ్వు ఇంతగా దూరమైపోతావనుకోలేదు. అద్దంలో చూసుకున్నప్పుడు నువ్వు గుర్తొచ్చి నవ్వుకుంటాను కానీ అది నీకు రాస్తే ఎంత సంతోషిస్తావో అన్న ఆలోచన నాకురాలేదు. అదే నువ్వు రాసినప్పుడు ఎంతగానో సంతోషించేవాడిని అన్న విషయం కూడా నాకు తెలీదు. అంటే నమ్ముతావా? నిజ్జంరా? నాకు ఊపిరినీ, ఉత్సాహాన్నీ ఇస్తున్న నీ ఉత్తరాలు చూసి సంతోషించటమే కానీ నీకూ అది అందిద్దామనే ఆలోచన నాకు రానే లేదు. అందుకు బదులు ఇంత ఇమోషన్స్ పనికిరావురా! పిచ్చా? ఈ ప్రేమ, ప్రకృతి అందం కూడుపెట్టవు. అది తెలుసుకో, ఇది చదువు, అలావుంటే ఇష్టం,ఇలా ఆలోచిస్తే ఇష్టం అంటే

రాత్రి తను చెప్పాలనుకున్న మాటలే! గొంతు పూడుకుపోయి చెప్పలేకపోయాడు. ఇవన్నీ తనకెలా తెలుసు? వసంత్ మనసంతా మొద్దుబారిపోయినట్లుగా అయ్యింది. లలితకోసం చూశాడు. వంటింట్లో అరుగు మీద టిఫిన్ పెట్టి (మునుపటిలా తినిపించటానికి సిద్ధపడుతూ) కిటికీలోనుంచీ బయటకు తన్మయత్వంతో తదేకంగా చూస్తోంది



నీకు ఎంత బాధ కలిగివుంటుందో (నువ్వు నాకు ఎంత దూరంగా వెళ్ళిపోతున్నావో చెప్పిన) నీ ఉత్తరం చూశాకే అర్థమయ్యింది. సూర్యోదయం నుంచీ సూర్యాస్తమయం వరకూ నువ్వు పెంచిన మొక్కలకి ఎన్ని పూలు పూశాయో, నా మధురోహల పరిమళాలు నిన్ను ఎంతగా ఆవరించాయో, కృష్ణశాస్త్రి కవితలు, సినారె పాటలు, చలం ప్రేమలేఖలూ నిన్నెంతగా కదిలించాయో ఇక్కడవున్నా నేను నీకు ఎంత దగ్గరగా వున్నానో నువ్వు చెప్పకపోతే నేను బతకలేనురా! ప్రస్తుతం నా జీవితం ఇంత స్తబ్దుగా, నిస్తేజంగా, నిర్వీర్యంగా ఉండటానికి కారణం నీలోని యాంత్రికత కాదు. నీలో నేను ప్రవేశపెట్టిన యాంత్రికత. నా ట్రెనింగ్ మరో పది రోజులలో పూర్తవుతుంది. మునుపటి నా చెలివై, సఖివై, నన్ను లాలించే అమ్మవై, అలసిసొలసి వచ్చిన నీ యీ పావడిని క్షమించి నీ ఒడిలో సేదతీరే భాగ్యం మునుపటిలా నాకు ప్రసాదించవూ?"

రాత్రి తను చెప్పాలనుకున్న మాటలే!

గొంతు పూడుకుపోయి చెప్పలేకపోయాడు.

ఇవన్నీ తనకెలా తెలుసు? వసంత్ మనసంతా మొద్దుబారిపోయినట్లుగా అయ్యింది.

లలితకోసం చూశాడు. వంటింట్లో అరుగు మీద టిఫిన్ పెట్టి (మునుపటిలా తినిపించటానికి సిద్ధపడుతూ) కిటికీలోనుంచీ బయటకు తన్మయత్వంతో తదేకంగా చూస్తోంది. లలిత చూస్తున్న వైపు చూశాడు వసంత్. కొమ్మమీద గూట్లో రెండు పిట్టలు గుసగుసలాడుకోవటం కనిపించింది.

మురిపెంగా వాటినీ వాటిని చూస్తున్న భార్యనీ చూస్తూ నిలబడిపోయాడు. మనసంతా తేలికగా ప్రశాంతంగా అనిపించసాగింది. ●